సామాజిక సేవలకే అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: సామాజిక సేవలకే అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మానవత సంస్థ చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మానవత సంస్థ కార్యాలయంలో ఆదివారం నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మానవత సంస్థ ద్వారా విశిష్ట సేవలందించామని, మున్ముందు కూడా అదే తరహాలో ప్రజలకు మరిన్ని సేవలందిస్తామని వెల్లడించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులకు ఆరు నెలల పాటు ఉచితంగా నిత్యావస సరుకులను అందజేసేలా సమావేశంలో తీర్మానించారు. సభ్యులకు గజ్జల రాజేశ్వర్‌రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పించనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, చైర్మన్ డివి కొండారెడ్డి, సెక్రటరీ అంగడి నాగేంద్ర ,కార్యవర్గ సభ్యులు వై. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తరచూ క్రీడలు ఆడడం వలన మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వం కూడా వస్తుందని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు,రాయచోటి టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని మాసపేట వెంకటాపురం ఎన్ హెచ్ రోడ్డు దగ్గర రైటర్ వల్లూరు సిద్దుహుస్సేన్ కుమారుడు ఏర్పాటు చేసిన వియస్ రాయచోటి క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్టు ను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడు తూ క్రీడల పట్ల ఆసక్తి వున్న వారు తోటి క్రీడాకారుల పట్ల స్నేహ పూర్వకంగా మెలగాలన్నారు. యువతలో క్రీడల పట్ల చైతన్యం కలిగేలా క్రీడలలో రాణించాలని క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్ ఖాన్, సుగవాసి శ్రీనివాసులు, జానకిరామ్, రాయుడు, కౌన్సిలర్ ఈశ్వర్ ప్రసాద్, ఇలియాస్, చాను,రవి, వాసు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వేపై అవగాహన

విశాలాంధ్ర- పుల్లంపేట : మండల పరిధిలోని తాహశీల్దార్ సభా భవనంలో రెవెన్యూ, అగ్రికల్చర్, సచివాలయ సిబ్బందితో భూ రీసర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ విఆర్ఏ సర్వేయర్, అగ్రికల్చర్ సిబ్బంది ముగ్గురు ఒక టీంగా ఏర్పడి సర్వేకి ముఖ్య పాత్ర వహించాలని తెలిపారు. అగ్రికల్చరల్ సిబ్బంది స్పెషల్ సూపర్వైజర్ తో సమానంగా పనిచ చేయాలని తెలిపారు. మండలంలో వందశాతం రీసర్వే త్వరగా పూర్తి చేయడానికి సిబ్బంది పనిచేయాలని అన్నారు. ఒకప్పుడు ఉన్న ఆర్ఎస్ఆర్ ఇప్పుడు డిజిటల్ ఆర్ఎస్ఆర్ గా మారిందని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్న పూర్తి హక్కులతో ఆక్రమణకు గురికాకుండా తీసుకోవడమే లక్ష్యం అని అన్నారు. అధికారులు దృష్టి పెట్టి ఖచ్చితమైన డేటాని రాబట్టాలని తెలిపారు. ప్రతి రైతు రిజిస్టర్ డాక్యుమెంటు, ఆధార్ కార్డు, ఫోటో అడ్రస్ ప్రూఫ్ ఫోన్ నెంబర్ డికెటి దారులైతే దరఖాస్తు పట్టా మొదలగునవి అధికారులకు సమర్పించి సర్వే చేయించుకోవాలని ఆయన కోరారు. వందకు నలభై మంది రైతులు చనిపోయారని వారి అనువంశికుల కింద రీ సర్వే చేయించకుంటే ఆన్లైన్ నమోదు చేస్తామని తెలిపారు. ఫ్యామిలీ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, ఫోటో తీసుకొని సచివాలయంలో ముటేషన్కి దరఖాస్తు చేస్తే 21 రోజుల లోపల ఆన్లైన్ నమోదు చేస్తామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూములు రీసర్వే పరిధిలోకి రావని స్పష్టం చేశారు.

హర్షం వ్యక్తం చేసిన షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు

విశాలాంధ్ర - చెన్నూరు : కార్మికుల కష్టాలు అధికంగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ నిధులను విడుదల చేయడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ మాకోసం కృషి చేసిన కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ, సంబరాలు చేసుకోవడం జరిగింది. ఆదివారం కడపలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కార్మికులు పి, కృష్ణ, పెంచల్‌రెడ్డి నబిరసూల్ వెంకటరెడ్డిలు మాట్లాడుతూ, చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీ మూతపడి చాలా సంవత్సరాలు అయినప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన సంకల్ప పాదయాత్రలో తమ కష్టాలను చూశారన్నారు. అంతేకాకుండా తమ కష్టాలను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి తీసుకెళ్లడంతో పాటు, మా కుటుంబాలకు అండదండలుగా ఉంటూ మాకు మనోధైర్యాన్ని కల్పిస్తూ మావెన్నంటే ఉండి మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని పేర్కొన్నారు. అనంతరం వారు స్థానిక నాయకులు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జిఎస్, భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్, కనపర్తి వైసీపీ యువ నాయకులు పెను మారు రఘురామిరెడ్డి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కర పార్టీ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా లోక రక్షకుడు జన్మదినం వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల వ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు లోక రక్షకుడు జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బేతనియ చర్చ్, రెహబోతు చర్చ్, లూథరన్ చర్చ్, ప్రధాన చర్చలతో పాటు తిమ్మసముద్రం హరిజనవాడ పెదినేనికాలువ రాయవరంతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న చర్చిలను విద్యుత్ కాంతులతో అలంకరించి ముస్తాబు చేశారు. పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు వారికి అనుకూలమైన ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు ఫాదర్ డేవిడ్ రెడ్డి ప్రసంగాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక రక్షకుడు జన్మించినందున రక్షించుటకు ఈ లోకంలోకి వచ్చినందున ప్రపంచ దేశాలలో ఈరోజు క్రిస్మస్ వేడుకను క్రీస్తును అంగీకరించి వారు ఈరోజు లోక రక్షకుడిగా ఆనందంతో క్రిస్మస్ జరుపుకుంటారని యేసుక్రీస్తు గురించి పాస్టర్లు సందేశాన్ని వినిపించారు. క్రిస్టియన్ సోదరులు ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పండుగను ఘనంగా జరుపుకున్నారు.

ఆరంచెల వడపోత - అవ్వాతాతల గుండెకోత

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో చేపట్టిన ఆరంచెల వడపోత విధానం అవ్వాతాతలకు గుండెకోత మిగిల్చనుంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పింఛన్ దారులను తొలగించేందుకు అధికార యంత్రాంగతం సిద్దమవుతోంది. 300యూనిట్లు కరెండు బిల్లు దాటినా, వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు ఉన్నా , 10ఎకరాలకు మంచి పొలం ఉన్నా పింఛన్ సొమ్ముకు అనర్హతంటూ ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పింఛన్‌దారులకు నోటీసులు జారీ చేసి 15రోజుల లోపు సంజాయిషీ ఇవ్వని పక్షంలో శాశ్వతంగా పింఛన్ తొలగిస్తామంటూ నోటీసులో హెచ్చరికలు జారీచేసింది. ఈ క్రమంలో ఒక్క పులివెందుల పట్టణంలోనే సుమారు 800పై చిలుకు పింఛన్లను అనర్హతగా గుర్తించి వారందరికీ నోటీసులను జారీ చేసే ప్రక్రియ జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వచ్చే ఏడాది నుంచి అంటే జనవరి మొదటి రోజున పెంచిన రూ.250లతో పాటు మొత్తం రూ.2750లు చేతికందుతుందన్న పింఛన్‌దారుల ఆశలు అడియాశల య్యాయి. ప్రతిపక్షనేతగా జగన్ ఎన్నికలకు ముందు తమ పార్టీ అధికారంలోకి రాగానే సామాజిక భద్రతా పింఛన్ సొమ్ము రూ.3వేలు అందిస్తానని పలు సందర్భాలలల్లో బహిరంగంగా ప్రకటించారు. ప్రజలు కూడా వైసీపీకే పట్టం కట్టడంతో జగన్ ఆశ ఫలించింది. ఏడాదికి రూ.250ల చొప్పున పింఛన్ సొమ్ము పెంచుతానంటూ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రోజున జగన్ వెల్లడించారు. ఈ మాటకొస్తే గతంలోరూ.2వేలు ఉన్న పింఛన్ సొమ్ము ఇప్పటికి రూ.2750లకు చేరింది. కానీ కొంత మంది పింఛన్‌దారులపై అనర్హత కింద నోటీసులు జారీచేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. నోటీసులు అందుకున్న పింఛన్‌దారుల మోములో కన్నీరు కనిపిస్తోంది. ఈ అంశంపై ప్రత్యర్థిపార్టీల నాయకులందరూ జగన్ సర్కారుపై విమర్శలకు పదునుపెట్టారు. ఇదిలావుండగా కేవలం నోటీసులు మాత్రమే జారీ చేశారని, ఇంకా తొలగింపు చర్యలు చేపట్టలేదని సచివాలయ ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే జనవరి ఒకటో తేదీన పింఛన్ సొమ్ము చేతికందుతుందా అన్న ప్రశ్నకు అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. ప్రభుత్వం స్పందించి తొలగింపు చర్యటు ఉపసంహరించుకోవాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

విద్యారంగ సంక్షేమంలో ఎస్టీయు కృషి ఎనలేనిది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయ, విద్యా రంగ సంక్షేమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయు) చేస్తున్న కృషి అభినందనీయమని ప్రవాస భారతీయుడు దుబాయ్ ప్రభుత్వ ఉద్యోగి నూకల మురళీక్రిష్ణ పేర్కొన్నారు. పోరుమామిళ్లలో నిర్మాణంలో ఉన్న ఎస్టీయు భవన్ ను ఆదివారం సందర్శించిన మురళీక్రిష్ణ మాట్లాడుతూ ఎస్టీయు చేస్తున్న ఉపాధ్యాయ, విద్యారంగ, సామాజిక సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, పరిష్కరింప చేయడం లో ఆ సంఘ నాయకుల కృషి ఎనలేనిదన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో ఎస్టీయు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయ మన్నారు. కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల నాలుగు మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న పోరుమామిళ్ల యందు నిర్మితమవుతున్న ఎస్టీయు భవన్ నిర్మాణానికి తనవంతుగా 2.5లక్షల విరాళాన్ని అందజేస్తున్నా నన్నారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల లో నిర్మితమవుతూ, 2023 జనవరి 8వ తేదీన ప్రారంభించబోతున్న ఎస్టీయు భవన్ ద్వారా ఈ ప్రాంత ఉపాధ్యాయలోకానికి సేవలందించే విధంగా తీర్చిదిద్దుతామని, మురళీక్రిష్ణ లాంటి వారు ఎస్టీయు పట్ల చూపుతున్న ఆదరాభిమానాలను, నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఈ కార్యాలయం ద్వారా సామాజిక పరమైన సేవా కార్యక్రమాలు కూడా చేపట్టే ఆలోచన చేస్తున్నామన్నారు. తదనంతరం మురళీక్రిష్ణను ఎస్టీయు నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్రనాయకులు బాలరాజు, చంద్రశేఖర్, జిల్లా నాయకులు పుల్లయ్య, విజయభాస్కర్, కుళ్లాయప్ప, వెంకటరామయ్య, మండల నాయకులు వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు నటరాజ్, బాలఅంకిరెడ్డి పాల్గొన్నారు.

చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలం మడితాడు గ్రామపంచాయతీ నడిమితురకపల్లికు చెందిన మహబూబ్ బాషా కుమార్తె అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చిన్నారికి ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు.

భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : పాపుల కొరకు సిలువపై ప్రాణాలు అర్పించిన ప్రభువైన యేసు క్రీస్తు జన్మదిన వేడుకలను 25 ఆదివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రామాల్లోని చర్చిలన్నీ ప్రార్థనలు చేస్తూ ఆధ్యాత్మిక చింతనలో పరవశించి పోయారు. క్రైస్తవ సోదరులకు ప్రధానమైన క్రిస్మస్ పండుగ వేడు కను ఆదివారం అర్ధరాత్రి నుండి ఏసుక్రీస్తు స్వరూపం రథంపై ఉంచి ఊరేగింపుగా గ్రామాల్లోని పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పరిపాటి. మండల కేంద్రంలోని బాల యేసు మందిరం నందు, క్రైస్తవులు ఉన్న ప్రతి గ్రామంలోనూ చర్చిలన్నీ ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించి అత్యంత సుందరంగా ఆకర్షణీయంగా తీర్చి దిద్దడం జరిగింది. పిల్లలు పెద్దలు, మహిళలు ప్రార్థనలో పాల్గొనడం జరిగింది. బ్రహ్మంగారిమఠం విచారణ గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ భక్తులకు ఏసుక్రీస్తు యొక్క జన్మదిన వేడుకల సారాంశాలు వివరించారు. మండలంలోని చౌదరివారి పల్లె బాలయేసు తిరు హృదయ దేవాలయం నందు దివ్య బలి పూజా కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగింది. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతు ఉల్లాసంగా ఉత్సాహంగా క్రీస్తు జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది.

సమాజ సేవకు సముచిత గౌరవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ళ : అనాథలకు చేయూతనివ్వడం, పేద విద్యార్థులకు సాయం చేయడం, రక్తదానం చేయడం, అనాథ శవాలకు అంతిమ సంస్కారం చేయటం వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న పాపిజెన్ని రామక్రిష్ణారెడ్డికి అరుదైన గౌరవం లభించింది. ప్రతి ఏటా అఖిల భారత విద్యార్థి పరిషత్ కేవలం ఒక్కరికి మాత్రమే అందించే ప్రతిష్టాత్మకమైన జనమంచి గౌరీ శంఖర్ యువ పురస్కారం ఈ ఏటా కడప జిల్లాకు చెందిన వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామక్రిష్ణారెడ్డిని వరించింది. శనివారం కర్నూల్‌లో జరిగిన ఏబీవీపీ 41వ మహా సభల్లో పురస్కారం ప్రదానోత్సవానికి విదేశీ వ్యవహారాల శాఖ మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ కేంద్ర సహాయక మంత్రి వి.మురళీధరన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మురళీ ధరన్ మాట్లాడుతూ సేవ చేయటానికి చిన్న వయసు అయినా ఆశయాలు మాత్రం ఉన్నతంగా ఉండటం అందులో సేవనే వ్యసనంగా మార్చుకుని 12 ఏండ్లుగా పలు సేవలు చేస్తున్న రామక్రిష్ణారెడ్డిని నేటి యువతరం మార్గదర్శకంగా తీసుకోవాలని యువతకు సూచించారు. ఎటువంటి ప్రతి ఫలం లేకుండా తన జీతంలో సగ భాగాన్ని వెచ్చిస్తూ మానవత్వానికి ప్రతి రూపంగా నిలుస్తున్న రామక్రిష్ణారెడ్డి అభినందనీయుదన్నారు. అనంతరం మంత్రి రామక్రిష్ణారెడ్డికి యువ పురస్కారం కింద 25,000 రూపాయల చెక్కును , ప్రశంసా పత్రం ,జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్ ఏబీవీపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది యువత, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజక వర్గంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా క్రిస్మస్ వేడుకలు కొనసాగాయి. చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఫాస్టర్ నుండి ఆశీర్వాదం పొందారు.కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష, రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమనవర్మ, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ విశ్వనాథరెడ్డి, జెడ్పిటిసి రత్నమ్మ, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, ఎంసి కృష్ణయ్య,మండల ప్రవీణ్ కుమార్, కిషోర్,ఎంపీటీసీలు మల్లికార్జున, జనార్ధన్ రాజు, ఆంజనేయులు, రౌఫ్, సర్పంచులు శివయ్య, హరికృష్ణ రెడ్డి, విష్ణుతేజరెడ్డి, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, ఉపసర్పంచ్ తోట శివసాయి, రమేష్ బాబు, నాగేంద్ర, రాజేంద్ర, రాజగోపాల్, చంద్రశేఖర్, సిద్దయ్య, డివి రమణ, వినోద్ కన్నా, రఘు, రమేష్ వర్మ, రాజేశ్వరి, చందు, అరుణ, దుర్గయ్య తదితరులు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు.వర్షం కారణంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాజ్ కన్వెన్షన్ లో పసందైన విందు ఏర్పాటు చేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణం మైదుకూరు రోడ్‌లో గల శ్రీ వైష్ణవీ ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ ఈ పాఠశాల లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా ఈ పండుగను అన్ని ప్రదేశాల్లో ఘనంగా చేసుకుంటారని, క్రీస్తు జన్మదిన ప్రత్యేకతను గూర్చి స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రపంచములోని మనుషులందరూ శాంతి మార్గములో నడవాలని ఇదే ఆ ఏసుక్రీస్తు మనకిచ్చిన సందేశమని తెలిపారు. డైరెక్టర్ కల్యాణి మాట్లాడుతూ ప్రపంచములో అన్ని మతాలు సమానమని అందరూ స్నేహభావంతో మెలగాలని తెలియజేసారు. ప్రిన్సిపల్ మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సర్వ మత సమ్మేళనం గురించి విద్యార్థులు మంచి భావన అలవర్చుకోవాలని కొనియాడారు. తర్వాత విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో క్రిస్మస్ తాత వేషాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ కేశవ రాయుడు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆక్రమణలకు సెలవు దినాలు నెలవు?

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలో ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అధికారులు వున్నా లేనట్లు వ్యవహరించడంతో ఆక్రమణ దారులను ప్రశ్నించేవారే లేకుండా పోయింది. ఇటీవల మండలంలోని తాహసీల్దారు కార్యాలయం వెనుక, టంగుటూరులో 200 ఎకరాలు, నారాయణరాజుపేటలో రెండు ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమణకు పాల్పడినట్లు వార్తా పత్రికలలో వెలువడడంతో, జిల్లా కలెక్టరు గిరీషా కొన్నిటిపైనే శ్రద్ధ చూపడంతో మిగిలిన ఆక్రమణల భూములను స్వాధీనపరుచుకునేది ఎపుడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇవే కాకుండా నందలూరు చెయ్యేరు నుండి ప్రవహించు ప్రధాన కాలువలపై అక్రమ కట్టడాలు కడుతుంటే వరదలు సంభవించినపుడు పూర్లకు పూర్లు నీట మునిగిపోయి ఆస్తి నష్టంతో పాటు వర్షపు నీరు నిల్వ వుండడంతో ప్రజలు పలు వ్యాధుల బారిన పడుతున్నా అధికారులలో కొంచెం కూడా చలనం లేకుండా పోయిందని వాపోతున్నారు. . ఇదిలా వుండగా నందలూరు రాజంపేట ప్రధాన రహదారిలో వర్షపు నీరు ప్రవహించేందుకు ఏర్పాటై వున్న కాలువలపై ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటి యజమానులు సిమెంటు స్లాబులను నిర్మించడం జరిగింది. ఆదివారం కార్యాలయాలకు సెలవు దినాన్ని చూసుకొని ఇంటి యజమానులు కాలువ పైభాగంపై సిమెంటు స్లాబు నిర్మించడంతో మండలంలో ప్రతి ఒక్కరూ సెలవు దినాలలో ఆక్రమణలు చేపట్టడం చర్చనీయాంశమైంది. సెలవు దినాలను సాకుగా చూపి అధికారులే ఆక్రమణ దారులకు సలహాలిస్తున్నారంటూ ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఆక్రమణలు జరిగిన ప్రతిచోటా అధికారులు చూసి పోవడమే కాని చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. దీనిపై డిఈ రాజన్నను వివరణ కోరగా సోమవారం పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ చూపి మండలంలో జరుగుతున్న భూ ఆక్రమణలు గాని, కాలువలపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

కలెక్టరేట్లో ప్రజాఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ నెల 26న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి "స్పందన" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే స్పందనకు రాగలరని తెలిపారు. అలాగే స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఏ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నూతన సంవత్సరంలో పీలేరు నుండి ప్రత్యేక బస్సులు: డియం

విశాలాంధ్ర-పీలేరు: నూతన సంవత్సరంలో పీలేరు నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పీలేరు డిపో మేనేజర్ బండ్ల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు నూతన సంవత్సరంలో భక్తజనల కోసం జనవరి 1నుండి ఉదయం 06.30 గం" లకు కల్లూరు మీరుగా సదుం దగ్గర గల యత్రాతివారి పల్లె లో గల అయ్యప్ప స్వామిదర్శనం ,ఉదయం 06.30 గం" తలకోన లో గల సిద్ధేశ్వర స్వామి దర్శనం అలాగే విహరయాత్ర చేయు వారికి ఉదయం 07.00 గం" లకు హార్సిలీ హిల్స్ కు ప్రత్యేక బస్సులుపీలేరు బస్టాండ్ నుండి ఏర్పాటు చేయడమై నదని తెలిపారు.నూతన సంవత్సరం లోపీలేరు పట్టణ ప్రజలు ఈ అవకాశమును వినియోగము చేసుకోవాలని తెలిపారు. వివరములకు ఈ 9959225679, 7382880860 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

వైసీపీ పాలనలో మోయలేని భారం

విశాలాంధ్ర-పీలేరు: విద్యుత్తు,ఆర్టీసీ చార్జీల పెంపు అన్నింటిలో పెంపుతో ప్రజలపై వైకాపా ప్రభుత్వం మోయలేని భారాన్ని చేసిందని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్రారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా తమ అధినేత చంద్రబాబు నాయుడు వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు మరియు టిడిపి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు ప్రవేశపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తుందని అన్నారు.ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతున్న టీడీపీ నాయకులకు ప్రజలే ముందుగానే వైకాపా అరాచక పాలనను, వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము టిడిపి వెంట ఉండి టిడిపిని గెలిపించు కుని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేస్తామని తెలప డం తమకు సంతోషంగా ఉందని తెలిపారు.పీలేరు నియోజక వర్గంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా కుప్పం రవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు.

సమతా రాజ్య స్థాపనకు భారత రాజ్యాంగం కావాలి

విశాలాంధ్ర -మదనపల్లి: భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో 96వ మనుస్మృతి దహన దినోత్సవం సందర్భంగా స్థానిక బాస్ కార్యాలయం నందు మనుస్మృతి దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ దేశంలో కులాల పేరుతో, మతాల పేరుతో, వర్ణాల పేరుతో,స్త్రీ పురుష భేదాల పేరుతో ఏ ఒక్కరి మధ్య సమాన భేదం లేకుండా అసమానతులను మనుధర్మ శాస్త్రం అవలంబించిందని కావున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 వ సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన అనగా ఈరోజు మనుస్మృతిని దహనం చేయడం జరిగిందని అందులో భాగంగానే సమతా సమాజం కోసం భారత రాజ్యాంగం వర్ధిల్లాలని మన స్మృతి నశించాలని, మనుస్మృతిలో ఒకటవ స్మృతి 31వ శ్లోకం మనుషులందరూ సమానం కాదని, ఒకటవ స్మృతి 91 వ శ్లోకం శూద్రులు పై కులాలకు సేవలు మాత్రమే చేయాలని వారికి ఎటువంటి స్వేచ్ఛ లేదని, రెండవ స్మృతి 16వ శ్లోకం శూద్రులు విద్య నేర్చుకోకూడదు అని, ఎనిమిదవ శృతి 417 వ శ్లోకం శూద్రులు ఆస్తులు కూడబెట్టుకోకూడదని, కులం పేరుతో భారత జాతిని ముక్కలు చేసిన స్త్రీ జాతికి హక్కులు నిరాకరించి దేశాన్ని సర్వ నాశనం చేసిన మన స్మృతిని మంటలు తగలేద్దామని ఈయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపాలెం రవిశంకర్, సోని కంటి రెడ్డప్ప, రెడ్డి ప్రసాద్, భార్గవ్, అమీర్, షేక్, బాస్ అనుబంధ సంస్థ అల్లూరి సీతారామరాజు ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు, లక్ష్మీనారాయణ, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

యూరియా నో స్టాక్

విశాలాంధ్ర -గుర్రంకొండ: కరువైన కాలమైన ప్రపంచానికి కడుపు నింపుతున్న అన్నదాతకు నిలువెల్ల నష్టాలైనా వ్యవసాయం చేస్తున్న రైతులకు అధికారుల నిర్లక్ష్యంతో రాబోవు తరాల కు పలాని రైతు ఉండేవాడు అని పుస్తకాలలో చూపించవలసిన దుస్థితి అధికారులు కనుమనుగు చేస్తున్నారు మండలంలో యూరియా అధికారులు తెప్పించరు ప్రైవేట్ షాపుల యజమానులు అమ్మరు మా గతి ఏంటి అని ప్రశ్నార్థకంగా మారిన వైనం మండలంలో చోటుచేసుకున్నాయి గ్రామస్తుల కథనం వరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రంకొండ మండలంలో మండలంలో దాదాపు 15 ఫెర్టిలైజర్ షాపుల తో పాటు 14 ఆర్ బీ కె ఉన్నాయి . గత సంచికలో యూరియా అమ్మకాలను పూర్తిగా ప్రైవేట్ షాప్ యజమానులు నిలిపివేసిన సంఘటనలను ప్రచురించడం జరిగింది. అయినా అధికారుల నిర్లక్ష్యంతో యూరియా ఆర్ బి కే ల లో స్టాక్ ను రైతులకు అందుబాటులో తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది ఇప్పుడైనా స్పందించి షాపుల యజమానులపై తగు చర్యలు తీసుకొని రైతులకు యూరియా అందుబాటులో ఉండే విధంగా చూడాలని రైతులు కోరుకుం టున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ దుస్థి తి మండలంలో ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఆర్.బి.కెలలో స్టాకు పూర్తిగా లేదు వారం తర్వాత తెప్పిస్తాం వ్యవసాయ అధికారిని రత్నమ్మ మండలంలోని ఆర్‌బికే లలో యూరియా పూర్తిగా అయిపోవడం వల్ల న డబ్బులు కడతామని వారం రోజుల తర్వాత రైతు భరోసా కేంద్రాలకు పంపుతారని రైతులు యూరియాను తీసుకోగలరని ఇందుకు ట్రాన్స్ పోర్ట్ చార్జ్ వాళ్లే భరించుకోవాల్సి ఉంటుందని ఆమె అన్నారు.

విశాలాంధ్ర
వైఎస్‌ఆర్ కడప జిల్లా



క్రిస్మస్ వేడుకల్లో సీఎం జగన్

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లా పులివెందుల పట్టణ పరిధిలోని సిఎస్ఐ ప్రార్థనా మందిరంలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌తో పాటు ఆయన తల్లి వైఎస్ విజయమ్మ, సతీమణి వైఎస్ భారతమ్మలు పాల్గొన్నారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా జగన్ ఇడుపులపాయ నుంచి ఆదివారం పులివెందులకు చేరుకున్నారు. చర్చిలో ఆయన ప్రతి ఒక్కరినీ ఆప్యాయతగా పలుకరించారు. ఈ సందర్భంగా న్యూఇయర్ కేలండరును ఆయన ఆవిష్కరించారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన హెలీక్యాప్టర్ ద్వారా కడప విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి తాడేపల్లి వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు.

బద్వేలు ప్రాంత అభివృద్ధికి వీరారెడ్డి కృషి ఎనలేనిది

తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత

విశాలాంధ్ర-బద్వేల్ : అభివృద్ధి లేని బద్వేలు ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం తపనపడిన ఏకైక నాయకుడు, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి కీ.శే. బిజవేముల వీరారెడ్డిని ఆయన కుమార్తె, బద్వేలు మాజీ శాసనసభ సభ్యురాలు విజయమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆయన 22వ వర్ధంతి సందర్భంగా ఎస్‌బివిఆర్ కళాశాల ప్రాగణంలోని ఆయన ఘాట్ (సమాధి)వద్ద పుష్పాంజలి ఘటించి అనంతరం పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్ లోని ఆయన కాంస్య విగ్రహానికి నిలువెత్తు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కడప పార్లమెంటు తెదేపా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ తెదేపా యువ నేత రితేష్ రెడ్డితో కలిసి ఆమె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం బిజవేముల వీరారెడ్డి ఆశీస్సులతో మా కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని ఆమె అన్నారు. బద్వేలు ప్రాంత రైతాంగం కోసం ఆనాడు ప్రభుత్వంతో మాట్లాడి తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణానికి వీరారెడ్డి గారు ఎంతో కృషి చేశారని ఆమె ఆయన సేవలను కొనియాడారు. వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. పేద ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు పుత్త నరసింహారెడ్డి, బత్యాల చెంగళ్ రాయుడు, జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి, పట్టభద్రుల తెదేపా అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, యువ నాయకుడు రితీష్‌రెడ్డి సతీమణి కైవల్యారెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ ఎం.సూర్యనారాయణరెడ్డి, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు పి.మల్లికార్జునరెడ్డి, వెంగల్‌రెడ్డి, టీవీఎస్ రవి, బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ, జహంగీర్‌బాష, మునిరెడ్డి, ఎల్లారెడ్డి, గోపవరం జడ్పీటీసీ కలువాయి జయరామిరెడ్డి, బోవిళ్ల అమరనాథరెడ్డి, నరసారెడ్డి, బోవిళ్ల నరసింహారెడ్డి, తప్పెట గంగిరెడ్డి, సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు, కెవి సుబ్బారెడ్డి, నాగభూషణం, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి 98వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పులివెందుల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణంరెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయి పుట్టినరోజును దేశ ప్రజలంతా సుపరిపాలన దినోత్సవంగా జరుపుకో వడం హర్షణీయమన్నారు. వాజ్పేయి గారు గొప్ప దార్శనికుడని, ఆయన పరిపాలనలో దేశంలో స్వర్ణ చతుర్భుజ రహదారుల నిర్మాణంతో పాటు పోక్రాన్ అను పరీక్షల ద్వారా భారత్‌ను అగ్రరాజ్యాల సరసన నిలిపిన ఘనత వాజ్‌పేయికి దక్కిందని కొనియాడారు. కమ్యూనికేషన్ రంగంలో విప్లమాత్మక మార్పుల తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్ల నిర్మించిన ఘనత కూడా వాజ్‌పేయిదేనన్నారు. కార్యక్రమం లో బిజెపి లక్ష్మయ్య, ఎస్టీ మోర్చా కావేటి పాండు, ఎస్సీ మోర్చా కోడి మూర్తి శ్రీరాములు, బిజెపి పులివెందుల అసెంబ్లీ ఇంచార్జ్ అన్నా రెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి వై నవీన్ .ఏ బి కులాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటితో వినియోగదారుల ఇబ్బందులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం ఆంధ్ర ప్రగతిగ్రామీణ బ్యాంక్ (అంబ కపల్లె రోడ్డు) సమీపంలోని ఎస్‌బిఐ ఏటీఎమ్ ముంగిట చేరిన మురుగునీటితో విని యోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. చాలా కాలం నుంచి ఈ పరిస్థితి నెలకొం దని ఏటీఎమ్ వినియోగదారులు తెలిపారు. మురుగు నీటిని దాటుకుంటేకానీ ఏటీఎమ్‌లోకి వెళ్లి డబ్బులు డ్రాయచేయ లేని పరిస్థితి, ఈ పరిస్థితి ఇంకెన్నాళ్లని వినియోగ దారులు ప్రశ్నిస్తు న్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు సంతో నోత్పత్తి చెందిన వివిధ రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉం ది. అధి కారులు స్పందించి ఏటీఎమ్ ముంగిట మురుగునీరు లేకుండా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని శిల్పా రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కుని పరిపాలనాధికారి సుదాకర్ ఆధ్వర్యంలో విజయవాడ ఎక్స్‌లెంటు వారి నాగార్జున (ఈఎమ్) పాఠశాల చిన్నారులు జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ., జై బాలయ్య జై బాలయ్య, సొమ్మసిల్లి పోతున్నవే ఓ సిన్న రాములమ్మ, బాల త్రిపుర సుందరి, ఘల్లు ఘల్లు గజ్జెల కాళ్ళ పట్టీలతోని ముద్దుగున్నవే ఓ పిల్లా, రోమియో జూలియట్..., దారి చుడు దుమ్ము చూడు మామ, వెల్కమ్ టు ది బిగ్గెస్ట్ పార్టీ బాస్ పార్టీ, ఓ పిల్లో మౌనికో, అటు నువ్వే ఇటు నువ్వే తదితర పాటలు ప్రేక్షకులను రంజింపజేశాయి. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చినప్ప, నృత్య శిక్షకుడు శ్రీ చిట్టి, విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టిట్యూట్ వారి నాగార్జున స్కూల్ (పులివెందుల) కరెస్పాండెంట్ శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు ప్రత్యేకప్యాకేజీ ప్రకటించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేకప్యాకేజీని ప్రకటించా లని నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గూడూరు రామచంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం తన సేవలను గుర్తించి రెండో దఫా జిల్లా అధ్యక్షుడిగా పట్టం కట్టారన్నారు. ప్రత్యేక ప్యాకేజీని అందిస్తేనే నాయీబ్రాహ్మణులు అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేకప్యాకేజీ ఇవ్వాలని ఆయన కోరారు. తనకు అధ్యక్షుడిగా నియమించేందుకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బాలగురు స్వామి, సభ్యులకు అభినందనలు తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర-లింగాల: మానవాళి మనుగడకు క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని రాష్ట్ర ఫాస్టర్ క్లిష్టఫర్ అన్నారు. స్థానిక అఖిల భారత బేతేలు ప్రార్థనా మందిరంలో ఆదివారం స్వర్గీయ తిమోతిరెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లిష్టఫర్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఆయన చూపిన త్రోవలో మనం దరం నడవాలన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కుని ఎగువ లింగాల చర్చిలో వైసీపీ కడప పార్లమెంటరీ సెక్రటరీ సొరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవులకు విందు ఏర్పాటు చేశారు. లింగాలతో పాటు మండలంలోని పలు గ్రామాలల్లో క్రిస్మస్ వేడకలు ఘనంగా నిర్వహించారు.

పింఛన్, రేషన్ కార్డుల తొలగింపు నిర్ణయం దారుణం: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా పింఛను, రేషన్ కార్డుల తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని కాంగ్రెస్ పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛను,రేషన్ కార్డులను తొలగించేందుకు ప్రభుత్వం సమయాత్తమావుతోందన్నారు. ఈ నేపథ్యంలో నోటీసులను కూడా జారీ చేసిందని, 15 రోజుల లోపల సంజాయిషీ ఇవ్వని పక్షంలో పెన్షన్, రేషన్ కార్డులను శాశ్వతంగా తొలగిస్తామంటూ ఆ నోటీసులో హెచ్చరికలు జారీ చేయడం అన్యాయమన్నారు. ఈ క్రమంలో పులివెందుల నియోజకవర్గంలో వేల సంఖ్యలో పింఛన్ వినియోగ దారులు తమ కార్డులను, పింఛన్ సొమ్ము కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు.. 300 యూనిట్ల కరెంటు బిల్లు వచ్చినా అలాగే 1000 చదరపు అడుగుల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో ఇల్లు ఉన్నా, అలాగే 10 ఎకరాలపైబడి భూమి కలిగిన వారందరికీ పింఛను రేషన్ కార్డులను తొల గించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. నిబంధనల పేరిట వినియోగదారుల నుంచి పింఛన్, రేషన్ కార్డును ఒక్కసారిగా తొలగిస్తామని నోటీసులు జారిచేయడంతో వారందరూ ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి నిబంధనల పేరిట ఇంత వరకు ఎప్పుడూ తొలగింపు చేపట్టలేదని శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజా వ్యతిరేక, అసమర్థ విధానాల వల్ల ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత నెలకొంది అన్నారు. వీటికి తోడు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు అన్న చందంగా రేషన్, పింఛన్లను తొలగించడం మరింత వ్యతిరేకతకు దారితీస్తోందన్నారు. ప్రభుత్వం స్పందించి పింఛన్, రేషన్ కార్డుల తొలగింపు ప్రక్రియను వెంటనే ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర-వేంపల్లె: వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తామని మానవత సంస్థ మండలశాఖ చైర్మన్ బి చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక అయాన్ బజాజ్ టూ వీలర్ షోరూం నందు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో బజాజ్ పల్సర్ పి-150 నూతన మోడల్ వాహనాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞాన రంగంలో తమ షోరూం కు విచ్చేసే వాహన కొనుగోలుదారులకు మంచి సర్వీస్ అందజేస్తూ.. ప్రశంసలు అందుకోవాలన్నారు. అలాగే టూ వీలర్ రంగంలో బజాజ్ ఆటో ముందంజలో ఉందని, భవిష్యత్తులో తమ షోరూం నుంచి కూడా నూతన ఆవిష్కరణ వాహనాలను వినియోగదారులకు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్, షేక్ షా, ఎస్.కె.మునీర్, సహదేవ రెడ్డి, వేమల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ సురేష్‌బాబు కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైస్సార్సీపీ మహిళా నాయకురాలు చైతల్య ఆధ్వర్యంలో స్థానిక తిరుమల తొలి గడప దేవుని కడప వెంకటేశ్వర స్వామి ఆలయంలో కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్ బాబు అనారోగ్యం భారినుంచి తొరగా కోలుకోవాలని ఆయనకు ఆ దేవుడు మంచి ఆరోగ్యం దయచేయలని టెంకా యలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కడప నగర.మహిళా అధ్యక్షురాలు తెలుగుపులి వెంకట సుబ్బమ్మ పాల్గొని పూజలు చేసి బడుగు భలహిన వర్గాల ఆశాజ్యోతి అందరికి అందుబాటులో మా నాయకుడు సురేష్ బాబు త్వరగా కోలుకొని ఆయురారో గ్యాలతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తులశమ్మ, పద్మ, అశ్వర్థ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు రామకృష్ణ, సంపత్‌లు పాల్గొన్నారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అమీర్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీలో సీనియర్ కార్యకర్తగా ఉంటూ పార్టీ కోసం ఈ చిన్న కార్యక్రమం జరిగిన హాజరై తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తున్న కొమ్మలపాటి సుబ్బరాయుడుకు ఆదివారం తన నివాసంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ పార్టీకి ఎంతో నమ్మకస్తుడుగా ఉంటూ పార్టీ ఈ కార్యం తలపెట్టిన అందులో నేను ఒకడినంటూ ముందుకు వచ్చినటువంటి వ్యక్తి కొమ్మలపాటి సుబ్బరాయుడు అన్నారు. గతంలో కూడా చంద్రబాబు వద్ద అభినందనలు అందుకున్న వ్యక్తి సుబ్బరాయుడు అన్నారు వంటి వ్యక్తి భవిష్యత్తులో మరణం పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో చిన్నారులతో పాటు టిడిపి నాయకులు నాసర్ అలీ పాల్గొన్నారు.

లోక రక్షకుడు జన్మించెను

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నీకోసం లోక రక్షకుడు పశువుల పాకలో పుట్టియున్నాడు మీరు వెళ్లి ఆయనను దర్శించుడి అని ఆకాశము నుండి వినబడిన స్వరము ఈరోజేనని, పశువుల పాకలో జన్మించినది లోక రక్షకుడని మహనీయుడు మహోన్నతుడని, కడప కతోలిక మేత్రసనం అపోస్తులిక పాలన అధికారి, బిషప్ గాలిబాలి అన్నారు. క్రీస్తు జయంతి క్రిస్మస్ పండుగ సందర్భంగా సెయింట్ మేరీస్ క్రేతిడల్ చర్చి నందు (కడప మరియాపురం) అర్ధరాత్రి ప్రత్యేక దివ్యబలి పూజను ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు జయంతి మానవాళికి రక్షణ దినమని, నీకోసం లోక రక్షకుడు ఉదయించాడని అందుకు సాదృశ్యమే ఆకాశమున ఒక వింతైన నక్షత్రము ఉద్భవించినదని ఆ నక్షత్రమును అనుసరించిన వారు ఎల్లవేళలా ప్రకాశించెదరని ఆయన తెలిపారు. ఆకాశంలోని నక్షత్రములన్ని నేలపై రాలినట్టు క్రీస్తు ప్రభువు మా కుటుంబంలో జన్మించాడని తెలియచెప్పే నక్షత్రాలు ఎక్కడ చూసినా వాడవాడలా దర్శనమిస్తున్నా యని ఇది మంచి శుభ సూచకమని ఆయన అన్నారు. క్రీస్తు ప్రభువు రెండవ రాకడ సమయం ఆసన్న అవుతుందని దాని సూచకాలే ఈరోజులలో లోకంలో వింత వింత విపత్తులు సంభవిస్తున్నాయని మనుషులందరూ అప్రమత్తమై ఆ దేవాది దేవుని ఎడతెగక ప్రార్థించాలని, దేవుని చిత్తానుసారంగా జీవించాలని ఆయన కొనియాడారు.ఇదే మంచి సమయం అని రక్షణ దినమని పశుల పాకలో జన్మించిన క్రీస్తు ప్రభువును దర్శించి ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు. అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి విశ్వాసులందరికీ పంచుతూ క్రీస్తు జయంతి శుభాకాంక్షలు అని ఒకరి ఒకరు తెలుపుకున్నారు.కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ బిరుసు రాజా, సహాయ గురువు ఫాదర్ చంద్ర, ఫాదర్ రూపేష్, ఫాదర్ లూర్ధ్ రాజు, సిస్టర్స్, విచారణ పెద్దలు పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొ న్నారు. విశ్వాసులు. ఆరోగ్యమాతలో విచారణ డైరెక్టర్ ఫాదర్ అబ్రహం ఆధ్వర్యంలో 24,అర్ధరాత్రి దివ్యబలిపూజ, 25 ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా వాజ్ పాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : మాజీ దేశ ప్రధాన మంత్రి వాజ్ పాయ్ 98 జయంతి సందర్భంగా మండల పరిధిలోని గిరిజన కాలనీలో బీజేపీ నేతలు ఘనంగా నివాళి అర్పించా రు. ఆదివారం విలేకరుల తో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ వాజ్‌పాయి ప్రధానిగా ఉన్న సమయంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటాక్ నుండి కటక్ వరకు స్వర్ణచతుర్భుజి ఆకారంలో అతిపెద్ద జాతీయ రహదారులు నిర్మించారని అన్నారు.అలాగే మారుమూల గ్రామీణ ప్రాంతలకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రహదారులు నిర్మించడం జరిగింది. అంతే కాకుండా పోక్రాన్‌లో అను పరీక్షలు విజయవంతంగా నిర్వహించి ప్రపంచ దేశాలకు భారతదేశ శక్తి సామర్థ్యాలను తెలియజేసారనన్నారు. బీజేపీ పార్టీ మూల సిద్ధాంతమైన అంత్యోదయ స్పూర్తితో సమాజంలోని చిట్ట చివరి పౌరునికి అభివృద్ధి ఫలాలు అందాలని, అవినీతిరహిత పాలన అందించారని అన్నారు.వాజ్ పాయి గారి స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి చెందిన అగ్రదేశాల సరసన నిలుపుతూ,భారత దేశాన్ని విశ్వగురువు గా మారుస్తున్న కృషీవలుడు అలుపెరుగని శ్రామికుడు మోడీ అన్నారు. ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తరువాత దేశంలో దశాబ్దాల కాలంగా ఉన్న ఎన్నో సమస్యలను సామరస్యంగా పరిష్కరించటం జరిగిందన్నారు .ఈ కార్యక్రమం ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదినేని రామసుబ్బయ్య, అతికారి రవికుమార్, నాగన్న, భరత్ రెడ్డి, దొమ్మర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పొంగుతున్న పాతాళగంగ

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని రెడ్డిపల్లె గ్రామానికి చెందిన కొండ్రెడ్డి పెంచల్‌రెడ్డి వారి సోదరుడు లక్ష్మీరెడ్డిలకు చెందిన వ్యవసాయ బోరు నుంచి పాతాళ గంగి పొంగి ఉబికి వస్తోంది. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా భూగర్భ జలాలు అనూహ్యంగా పెరిగాయి. ఈ సందర్భంగా రైతు లక్ష్మీరెడ్డి విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి అధిక వర్షాల కారణంగా నీటి కొరత తీరిందని గత పదేళ్ల క్రితం నాలుగు బోర్లు వేసి నీటితో సతమతమయ్యామని అధిక బోర్లు వేయడం వలన నష్టం జరిగిందని ఇప్పుడు నీటి కొరత తీరిందన్నారు.

జాతీయస్థాయి బాక్సింగ్‌లో ప్రతిభ

విశాలాంధ్ర-ఖాజీపేట : 50 కేజీల విభాగంలో జాతీయ స్థాయిలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో ఖాజీపేట ఆర్తో ఎస్ఎస్వీ కాలేజీకి చెందిన విద్యార్థి ఆస్తాబ్ అన్సారీకి ద్వితీయ స్థానం లభించింది. 2022 డిసెంబర్ 17 నుంచి 21 వరకూ విశాఖపట్నంలో జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలు జరిగాయి. అందులో ఖాజీపేట ఆర్ ఎస్ఎస్వి కాలేజీకి చెందిన ఆబ్ అన్సార్ 50 కేజీల విభాగంలో పోటీ పడ్డారు. ఇందులో ద్వితీయ స్థానం సాధించాడు. ఆ విద్యార్థికి కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

దివ్యాంగులకు చలికోట్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వికలాంగుల కార్యాలయంలో ఆదివారం సుమారు 25 మంది దివ్యాంగులకు చలికోట్లు పంపిణీ చేశారు. ముసల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయ ఉడు, స్వర్గీయ తొడిమ నాగిరెడ్డి 11వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి నాగిరెడ్డి చేసిన సేవలను వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి కొనియా డారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకటసుబ్బయ్య, నాగిరెడ్డి కుటుంబ సభ్యులు తమటం చంద్రఓబుల రెడ్డి, శ్రీదేవి, వాణి, భార్గవ్, బోనాల పుల్లారెడ్డి , నాగభూషణ రెడ్డి, ఆర్మీ శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఫోటో స్టూడియో రాము, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు తులసిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ శివార్లలో ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పరామర్శించారు. ఈ నెల 16వ తేదీన వేంపల్లె శివార్లలోని రాయచోటి రోడ్డులో పెట్రోల్ బంకు వద్ద రోడ్డు దాటుతున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో బైకుపై ప్రయాణిస్తున్న శివప్రసాద్, భార్య నందిని, కుమారుడు జ్ఞానేశ్వర్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డి కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తూ వారి ఆరోగ్య క్షేమసమాచారాన్ని తెలుసుకున్నారు. క్షతగాత్రులకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. క్షతగాత్రులను పరామర్శించిన వారిలో తులసిరెడ్డితో పాటు టిడిపి కడప పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్, వెంకటేష్‌లు ఉన్నారు.

ఆశ్రమంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌లో గల మదర్‌థెరిసా ఆశ్రమంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ్‌ఆద్మీపార్టీ కో ఆర్డినేటర్ రహంతుల్లా ఆధ్వర్యంలో క్రైస్తవులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో రైతువిభాగ అధ్యక్షుడు మౌలాలి. ట్రెజరర్ అబ్దుల్ రజాక్, ఆప్ మండల సభ్యులు పీరు భాష సలీం తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ రమాదేవి

విశాలాంధ్ర-అట్లూరు : ప్రపంచానికి ప్రేమ, కరుణ, దయతత్వాన్ని పంచి లోకానికి శాంతి సందేశాన్ని అందించిన దివ్య స్వరూపుడు ఏసుక్రీస్తు అని మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, మండల వైసీపీ యువ నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్యలు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవుల ఇళ్లకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లోకంలో సమస్త ప్రజలందరు శాంతియుతంగా జీవించాలని అవకాశం ఇచ్చారు. పండుగ సందర్భంగా ప్రజల హృదయాలు ఆనందం, సంతోషంతో నిండాలని, భగవంతుని కరుణ కటాక్షాలు ప్రజలం దరిపై ఉండాలని ఆకాంక్షించారు. క్రైస్తవం అంటే పక్కవారికి ప్రేమను పంచడం, తమకు తాను త్యాగం చేసుకోవడం క్షమించడం అన్నారు.

అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర -మైలవరం : లోకరక్షకుడు ప్రభువైన యేసుక్రీస్తు జన్మదిన వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. మండల పరిధిలోని 19 పంచాయతీలలోని ప్రార్ధన మందిరాలలో విశ్వాసులు శనివారం అర్ధరాత్రి నుండి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధన మందిరాలను విద్యుత్ అలంకరణ తో ముస్తాబు చేశారు. మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో ఉన్న సీయస్ఐ చర్చి లో పాస్టర్ రెవరెండ్ శాంసన్ భక్తులకు దేవుని వాక్యాన్ని అందించారు. యేసు క్రీస్తు మన అందరి పాపముల కోసం సిలువపై తన ప్రాణాన్ని కొల్పోయరని, యేసుక్రీస్తు ను ఆదర్శంగా తీసుకోని అయన అడుగు జాడలలో నడవాలని తెలిపారు. పాపాలను ఆయన సన్నిధి లో ఒప్పుకొని పాపవిముక్తులు కావాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఒకరినొకరు హ్యాపీ క్రిస్టమస్ మెర్రి మెర్రి క్రిస్టమస్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మేయర్ సురేష్‌బాబు కోలుకోవాలని చర్చిలో ప్రార్థనలు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైస్సార్సీపీ యస్సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్. వినోద్ కుమార్, కార్పొరేటర్ కె. బాబు ఆధ్వర్యం లో కడప నగర మేయర్ వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కొత్తమద్ది సురేష్‌బాబు స్వల్ప అనారోగ్యం బారిన పడి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ వున్నారు. ఆయన త్వరగా కొలుకొని మంచి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆ ప్రభువు ఆశీర్వాదాలు అయనకు ఎల్లప్పుడూ ఉండి నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు బండి ప్రసాద్, చెన్నయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్, శ్యాంసన్, శివ,రాజరత్నం , అర్జున్, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



రాష్ట్ర మీడియా చైర్మన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర మీడియా చైర్మన్ గా డాక్టర్ తులసి రెడ్డిని ఎన్నుకున్న శుభసందర్భంలో అన్నమయ్య జిల్లా రాయచోటి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో భాగంగా అవ్వతాతలకు నేను అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య పెన్షన్ 3000 రూపాయలు ఇస్తానని ప్రకటించిన ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత అదే పింఛన్ ను నాలుగు విడతల్లో ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు .అలాగే వివిధ పథకాల రూపంలో భార్యాభర్తల మధ్య ,అత్తా కోడళ్ళ మధ్య, గొడవలు వచ్చేలా చేశాడని ఆయన మండిపడ్డాడు. ఈ విధంగా రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే కాకుండా వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు తమ పార్టీకే వస్తాయని 175 అంటే 1o7o౯13 అని అర్థం అంటే ఓన్లీ వైసీపీకి 13 సీట్లు మాత్రమే వస్తాయని ఆయన జోష్యం చెప్పాడు .జగన్మోహన్ రెడ్డి సొంత చిన్నాయన వైయస్ వివేకానంద రెడ్డి, ఆయన కూతురు, సొంత అక్క షర్మిల కు న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రాన్ని ఏ విధంగా పరిపాలిస్తాడని ఆయన ప్రశ్నించాడు. అనంతరం ఆయన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ ఎస్ఎండి గౌస్ ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెన్న కృష్ణ , ఖదీర్ ,పీసీసీ ఆర్గనైజర్ మెహబూబ్ భాష ,రవణమ్మ ,నాగలత ,మహబూబ్ జాన్ ,వసీం ,జఫరుల్లా ,నాగయ్య ,లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ,ఉత్తన్నన, రాందాస్ ,అమర్నాథరెడ్డి ,అబ్దుల్ ,ఇమ్రాన్ ,వెంకీ తదితరులు పాల్గొన్నారు

త్వరలో పీలేరుకు బాలకృష్ణ, నారా లోకేష్‌లు రాక

విశాలాంధ్ర-పీలేరు: త్వరలోనే పీలేరులోప్రముఖ సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు బాలకృష్ణ, నారా లోకేష్ లు రానున్నరని టీడీపీ వర్గాలు చర్చించుకుంటున్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికలు 15 నెలలు ఉండంగానే ప్రధానంగా పీలేరులో ఇరు పార్టీలు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీ ఇప్పట్నుంచే తమ,తమ ప్రచారాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పీలేరులో టిడిపికి కంచుకోటగా ఉన్న సందర్భాలలో స్వయాన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టి తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించి గెలిపించారు. ఈ నేపథ్యంలో అదే పట్టు,అదే సత్తాను చాటాలని టిడిపి అధిష్టాన వర్గం భావించి చంద్రబాబు టిడిపి ముఖ్య శ్రేణులతో సమాచారం సమావేశమయ్యారని తెలిసింది. అలాగే నూతన సంవత్సరం జనవరి 27 నుంచి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సందర్భంలో అత్యంత త్వరలోనే పీలేరులో పర్యటించి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు, అలాగే ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకులు చేరెందుకు సన్నాహాలు, అలాగే సినీ నటుడు బాలకృష్ణ ను పీలేరులోరప్పించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు టిడిపి వర్గాల విశ్వసనీయ సమాచారం.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పాయ్ జయంతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులోఘనంగా మాజీ ప్రధాని వాజపాయ్ జయంతి కార్యక్రమాన్ని బి.జె.పి నాయకులు బి.చంద్ర శేఖర రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు.మాజీ ప్రధాని వాజపాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.గతంలో వారు ప్రధానిగా దేశానికి చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వారిని స్మరించుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు బి.జె.పి నాయకులు బి.చంద్ర శేఖర రెడ్డి, వి.వెంకటరమణ, మహాదేవ నాయుడు, పురుషోత్తం, నాగెంద్ర నాయుడు, సుధారాణి,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రామాపురం : నీలకంఠారావుపేట కల్పనాయిని చెరువు రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నూలివీడు రెడ్డయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. మండలంలోని సరస్వతి పల్లె దళితవాడకు చెందిన నూలివీడు రెడ్డయ్య నీలకంఠరావుపేట సమీపంలోని కంకర మిషన్‌లో పనిచేసుకుంటూ జీవన సాగించేవాడు రోజు మాదిరిగానే పనికి వెళ్లి తిరిగిఇంటికి రావడానికి సిద్ధమవుగా తన సొంత బండిలో పెట్రోల్ అయిపోవడంతో వేరే వారి బండి తీసుకొని సమీపంలో పెట్రోల్ బంకులో పెట్రోల్ తీసుకొని తిరిగి కంకర మిషన్ దగ్గరకు వెళుతుండగా ఈద్గా సమీపంలోనే క్రాస్ వద్ద టిప్పర్ ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయపడిన వ్యక్తిని స్థానికులు 108 సాయంతో కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

ఘనంగా కిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - రామాపురం : స్థానిక ఆర్సీఎం చర్చితో పాటుగా లక్కిరెడ్డిపల్లి రహదారిలోనే మరో చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం అర్ధరాత్రి పూజలతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. క్రిస్మస్ తాత వేషధారణంలో క్రిస్మస్ ట్రీ పశువుల పాక విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రేమ శాంతి సంతోషాలకు చిహ్నంగా విశ్వా యాత్రంగా ఈ పండుగను ఘనంగా నిర్వహించారు. బైబిల్ వాక్యాలు ఫాదర్లు జాన్సన్ బ్రదర్లు సిస్టర్లు వాక్యాలు లను ప్రబోధించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలో హిందూ ముస్లిం సోదరులు క్రైస్తవులు సోదరులకు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గాలివీడులో : మండల కేంద్రంలోని స్థానిక కర్మేలు

ప్రార్థనా మందిరంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ప్రకాష్ ప్రభోదిస్తూ లోకానికి యేసుక్రీస్తు ప్రభువు దివ్య రక్షకుడిగా, శాంతి దూతగా వచ్చాడని తెలిపారు. ఈ క్రిస్మస మీ జీవితంలో సంతోషాన్ని నింపాలని,మీ ఇంట ఆనంద కాంతులు వేదజల్లాలని ఆశీర్వదించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో సంఘ బాధ్యులు జయన్న, భాస్కర్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వినియోగిస్తే కటిన చర్యలు : ఎస్పీ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: నిషేధిత గంజాయిని విక్రయించినా, అక్రమ రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని అన్నమ య్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలియ జేశారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో స్వాదీనం చేసుకున్న గంజాయిని ఆదివారం జిల్లా కేంద్రం రాయచోటి నగర శివార్ల లో గల డంప్పింగ్ యార్డ్ లో ఎస్పి హర్ష వర్ధన్ రాజు ధ్వంసం చేసారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లా పరిధి లోని పలు పోలీస్ స్టేషన్లలో గంజాయి అక్రమ రవాణాపై నమోదైన 44 కేసుల్లో రూ 96,00,000 విలువ చేసే 632 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరి గిందని, ఆ గంజా యిని డిజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశానుసారం డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఉత్తర్వుల మేరకు ధ్వంసం చేయడం జరిగిందన్నారు డిజీపీ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసు కుంటూ, ఎక్కడికక్కడ గంజాయి అక్రమ రవాణాను అరికడుతూ, కేసులు నమోదు చేస్తూ అక్రమార్కులను అరెస్ట్ చేస్తున్నారు అన్నారు. భవిష్యతులో మరిన్ని కట్టుదిట్ట మైన ప్రణాళికలు రూపొందించి జిల్లాలో గంజాయి సమూల నిర్మూలనకు కృషిచేస్తా మన్నారు. ఇతర రాష్ట్రాల, జిల్లాల నుండి గంజాయి అక్రమ రవాణాకు ఉపయోగ పడే ముఖ్యమైన రహదారుల వద్ద చెక్ పోస్ట్‌లను ఏర్పాటుచేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి రాజ్ కమల్, డిఎస్పి లు శ్రీధర్,కేసప్ప, శివ భాస్కర్ రెడ్డి, ఎర్ర చందనం టాస్క్ ఫోర్స్ డిఎస్పి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సిఐ సత్యనారాయణ, రాయచోటి సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు భాష మన శ్వాస

తెలుగు పద్యం తెలుగు జాతికి నైవేద్యం

విశాలాంధ్ర-పీలేరు: ఈ నెల 23, 24 విజయవాడలో జరిగిన 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల పిలుపు మేరకు పీలేరు నుండి జలకనూరి మురళీధర్ రాజు తెలుగు మహాసభలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో భాగంగా తెలుగు మహాసభల్లో నిర్వహించిన తెలుగు కవి సమ్మేళనంలో తెలుగు భాషయొక్క ప్రాముఖ్యత, తెలుగు శతక పద్యాల ప్రాబల్యం,తెలుగు జాతి ప్రాముఖ్యత గురించి తాను వ్రాసిన పద్యకవితలను వినిపించారు.తెలుగు భాష మనశ్వాస. తెలుగు పద్యం నీతికి నైవేద్యమని, తెలుగు సేవ- సేవా భాగ్యమని ,అందుకే తనవంతుగా తెలుగు భాషోద్య మాలు, తెలుగు దినోత్సవాలను జరుపుతూ,తెలుగు భాషకు సేవచేస్తున్నానిఅన్నారు. తెలుగు భాషను కాపాడుకోవలసిన అవసరం మనందరి బాధ్యతని అన్నారు. అనంతరం నిర్వాహకులు , పూర్ణచంద్రరావు, అతిధులు పూర్వ అధికార భాష సంఘ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, విశ్రాంత ఉపకులపతి కొలకలూరి ఇనాక్ చేతులమీదుగా జ్ఞాపికా ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు.

అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి

విశాలాంధ్ర-పీలేరు: అందరి జీవితాలు వెలుగు కరంగా ఉండాలని క్రిస్మస్ పండుగను పురస్కరించు కొని ఏపీడీఎంసీ డైరెక్టర్ హరీష్ రెడ్డీ సర్పంచ్ హబీబ్ బాషాలు పేర్కొన్నా రు. ఈ సందర్భంగావారు మాటలాడుతుఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుంటున్నారు. వారు ఎంతో పవిత్రంగా భావిస్తారు, అందరు బాగుండాలని వారు ఆకాంక్షిచారు.క్రిస్మస్ పండుగ ముందురోజు సర్పంచ్, పంచాయతీ కార్మికుల చేత అన్ని చర్చిలను శుభ్రపరిచి, తెల్లటి గీతలతో సరిహద్దుగా ఏర్పాటు చేసారు.

పంటల నమోదుపై సమావేశం

విశాలాంధ్ర-సంబేపల్లె : మండలంలోని నారాయణరెడ్డిపల్లె రైతు భరోసా కేంద్రంలో రబీలో సాగు చేసిన పంటలను పంట నమోదు చేసే కార్యక్రమంపై క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన ప్రతి రైతు పొలంలోని సర్వేనెం బర్ వారీగా పరిశీలించి సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయాలన్నారు. అలాగే వ్యవసాయ, రెవెన్యూ శాఖ అనుసంధానంతో కలిసి క్షేత్రస్థాయిలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది గ్రామ రైతులకు సమాచారం తెలిపి పంట నమోదు చేయించాలన్నారు.

మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా రజని

విశాలాంధ్ర-తంబళ్లపల్లె : ములకలచెరువు మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా మండలంలోని దండువారిపల్లెకు చెందిన రజని రెండోసారి నియమించారు. తంబళ్లపల్లె మండలానికి ప్రాధాన్తయ కల్పిస్తూ బీసీ మహిళగా ఆమెను రెండోసారి నియమించారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలకు రజని, ఆమె భర్త సురేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

గోవిందా మాలదారులకు అన్నదానం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లె గోవింద మాలదా రులకు అన్నదానం పుణ్య కార్యమని మాజీ జెడ్పిటిసి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని విరుపాక్షేశ్వర స్వామి శివాలయంలో ఆదివారం గోవింద మాలదారులకు మాజీ జడ్పిటిసి జయమ్మ నియోజవర్గ వైసీపీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డిలు గోవింద మాలధారణ భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. మిన్నంరెడ్డి గంగిరెడ్డి స్వయంగా వడ్డించారు. జయమ్మ మాట్లాడుతూ అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతంఅని అన్నదానం నిర్వహించడం భగవంతుడు ఇచ్చిన వరమని అన్ని దానాల్లో కన్నా అన్నదానం మహా పుణ్య కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిన్నంరెడ్డి గంగిరెడ్డి గోవిందరులు రెడ్డియ్య రాజు ధర్మరాజు గంగరాజు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి గిన్నె, బంగారు నామం వితరణ

విశాలాంధ్ర- గుర్రంకొండ: చెర్లోపల్లి గ్రామంలో వెలిసిన రెడ్డమ్మ కొండ ఆలయా నికి ఆదివారం కడప జిల్లా పోరుమామిళ్ల వాస్తవ్యులు శ్రీ అచ్యుత రామయ్య ,శ్రీమతి రెడ్డి జ్యోతి దంపతులు 100 గ్రాములు బరువు గల వెండి గిన్నె ,04 గ్రాముల బంగారు నా మం (బొట్టు) అమ్మవారికి కానుకగా అంద జేశారు. ఆలయ అర్చకులు దాతల పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కి కానుకలు సమర్పించిన దాతలను ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి ఈవో మంజుల అభినందించారు.

సృష్టిలో మానవత్వాన్ని మించిన మతం లేదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సృష్టిలో మానవత్వాన్ని మించిన మతం ఏది లేదని వైకాపా మైనార్టీ నాయకులు బెపారీ మహమ్మద్ ఖాన్ పేర్కొన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ఆదివారం రాయచోటి పట్టణంలోని ప్రతిభా జూనియర్ కళాశాల నందు రాయచోటి మానవత చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి అధ్యక్షతన నెలవారీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైసీపీ మైనార్టీ నాయకులు బెఫారి మహమ్మద్ ఖాన్ రూ 30,000,ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి రూ 25,000 చొప్పున నగదును మానవత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంబెపల్లి మండలం గురిగింజకుంట హరిజనవాడకు చెందిన ఆదర్శ రైతు రెడ్డయ్య కు మానవత సంస్థ అధ్వర్యంలో శాలువాతో సన్మానించి 5,016 నగదుతో పాటు మానవత మేమంటో అందజేశారు. ఈ సందర్భంగా బెఫారీ మహమ్మద్ మాట్లాడుతూ మానవతా సేవలు అభినందనీయంగా ఉన్నాయన్నారు. వారి సేవలు దినదినా భివృద్ధి చెందుతున్నాయని, వారి సేవల దిశగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫాయాజుర్ రహమాన్, గున్నికుంట్ల, గురిగుంజకుంట ల ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి,విశ్రాంత లెక్చరర్ లు రహంతుల్లా, రెడ్డిమునిస్వామి,ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్ బాషా,మానవత జిల్లా డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, సెక్రెటరీ వెంకట్రామరెడ్డి రెడ్డి,గౌరవ సలహాదారుడు వెంకటరమణ,కేంద్ర కమిటీ సహదేవ రెడ్డి,మాజీ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి లతో పాటు మానవత సభ్యులు శ్రీధర్ రెడ్డి, మహబూబ్ బాషా,చిన్నరవి మురళి,గంగాధర్ రెడ్డి,తాతి రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాలు అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని అరికెల పంచాయతి కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాల యం నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని మదనపల్లె నియోజకవర్గ తెదేపా నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీరామనేని జయరాం నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అరికెల గ్రామ ప్రజలు జయరాం నాయుడు కు ఘన స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు నాగభూషణ స్వామి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటప్ప , సుధాకర్ రెడ్డి, పెంచుపాడు స్వామి, జెవి రమణ, డాక్టర్ శివ రామాంజులు రెడ్డి ,జనార్ధన్ , రెడ్డెప్ప మోహన్, మురళి, నాగభూషణం , గోపి, సాయి కిరణ్ ,ఈవూరి చంద్రబాబు, మదన్ మోహన్ రెడ్డి, జెల్లా రామచంద్రా , యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జనసేన లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వ్యవసాయ రైతుల సంక్షేమమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యం అని జనసేనపార్టీ నాయకులు పగడాల వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకుని బతుకుతున్న చాలామంది రైతుల జీవితాలలో మాత్రం పురోగతి కనిపించలేద న్నారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని విమర్శించారు. మాండాస్ తుఫాను వలన ఉద్యాన పంటలు అరటి, బొప్పాయి దెబ్బతిన్నాయన్నారు. ఈసారి మామిడి తోటలు కూడ వర్షాలకు దెబ్బతిన్నాయ న్నారు. ఈ సంవత్సరం రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలిందన్నారు. వ్యవసాయం సాగుకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన పైసా రాక రైతులు తీవ్రంగా నష్టపోయి, అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన మూడు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ లో సుమారు 3000 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఆత్మహత్యల కు పాల్పడిన బాధిత రైతు కుటుంబాలను గుర్తించి జనసేనపార్టీ రాష్ట్ర అధ్యక్షు లు రైతుల పాలిట పెన్నిధి ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఒక్కొక్క రైతు కుటుంబానికి లక్ష రూపాయలు అందజేసి వారిలో సంతోషాన్ని కల్పించి మానవత్వాన్ని సాటుకున్నారన్నారు. జాతీయ రైతు దినోత్సవం రోజున రైతులను సన్మానించి వారిలో ధైర్యాన్ని కల్పించామన్నారు. జనసేన పార్టీ రైతులకు అండగా ఉంటుందని వెంకటేష్ పెర్కోన్నారు.

పెన్షన్లు తొలగించే పద్దతులు మానుకోవాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర -మదనపల్లి: విద్యుత్ బిల్లులతో పాటు, 1000 చదరపు అడుగుల నివాస స్థలం పాటు అనేక సాకుతో పాటు ఆర్థిక భారం తగ్గించుకోవాలని వృద్ధులకు ఇస్తున్న పెన్షన్లు రద్దు చేయడం రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. ఆదివారం మదనపల్లి స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీ యూసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఒక ప్రాణం తీశామరో ప్రాణం పోశ లెక్క సరిపోయింది అంటూ అనే పద్ధతిలో జనవరిలో కొత్త పెన్షన్లు ఇస్తామంటూ మరో ప్రక్క అర్హత ఉండి కూడా అనేక మంది వృద్ధాప్య,వితంతు పెన్షన్లు రద్దు చేయడం దుర్మార్గం అన్నారు. కొత్త పెన్షన్లు ఎన్ని పెంచితే అదే స్థాయిలో పాత పెన్షన్లు తొలగిస్తున్నారని విమర్శించారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో 300 యునిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తుంటే మన రాష్ట్రంలో 300 యూనిట్లు దాటితే సంక్షేమ పథకాలు ఆపేస్తున్న పరిస్థితి ఉందన్నారు.పెన్షన్లు తొలగించడం వల్ల లబ్దిదారులకు తీరని వేదన వైసీపీ ప్రభుత్వం మిగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ కుమార్, మస్తాన్, దేవ,రెడ్డప్ప తిరుమల తదితరులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పుల్లంపేట : మండల కేంద్రంలోని ఎస్బివిడిఎస్ హైస్కూల్లో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు తిరుపతి రవి న్యూరో ఎమర్జెన్సీ హాస్పిటల్ డాక్టర్ సి రవిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు.. వైద్య శిబిరానికి వచ్చే రోగులు పాత మెడి కల్ రిపోర్టులు వెంట తీసుకుని వచ్చి పరీక్షలు నిర్వహించుకున్నారు. వచ్చిన రోగులకు ఉచితంగా బిపి, షుగర్, బోన్ డెన్సిటీ పరీక్షలు చేయడం జరిగింది. న్యూరో, ఆర్థో, దంత సమస్యలకు స్పెషలిస్టు డాక్టర్ల ద్వారా చికిత్స చేసి వైద్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఉచితముగా మందులు పంపిణీ చేశారు.

ముద్దా చక్రపాణి రెడ్డికి ఘన నివాళులు

విశాలాంధ్ర-చిట్వేలి : వైఎస్సార్ సిపి సీనియర్ నాయకుడు ముద్దా చక్రపాణి రెడ్డి ఆదివారం ఉదయం గుండె పోటుతో మరణించడం జరిగింది. అయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆలాగే వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, తల్లి వెంకటమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆదివారం మధ్యాహ్నం మలిశెట్టి వెంకటరమణ, చక్రపాణి రెడ్డి నివాసాలకు వెళ్లి మరణానికి సంతాపం తెలిపారు. వెంకటరమణ చక్రపాణి రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి ఎల్విమోహన్ రెడ్డి, వేణుగోపాల్ రాజు, ధ్వజారెడ్డి, సుధాకర్ రాజు, సాయి కిషోర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట: మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి వేడుకలను ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, దేశ అభివృద్ధికి బాటలు పరచి, ప్రపంచా నికి భారత్ శక్తిని తెలియజేసిన గొప్ప నాయకుడు అన్నారు. అంతకుముసుపు ఆయన జయంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారా యణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర పాల్గొన్నారు.

ఈడిగ సంఘం సంక్షేమానికి పెద్దపేట

విశాలాంధ్ర - రాజంపేట: ఈడిగ సంఘం సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని ఈడిగ సంఘం చైర్మన్ మన్నేం రామ్మోహన్ గౌడ్ అన్నారు. ఆదివారం రాజంపేట పట్టణంలో గౌడ సంఘం సర్వీస్ చైర్ పర్సన్ బండారురెడ్డి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 2023 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈడిగ కులస్తులకు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుం దన్నారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలో కూడా ఈడి కులస్తుల కు వివిధ రూపాలలో సహాయ సహకారం అందిస్తున్నా మన్నారు. ఈడిగ కులస్థులకు విద్య, వైద్యం మరియు ఉపాధి కల్పన కొరకు తమవంతు ఆర్థిక సహాయ సహకారం అందించడం జరిగిందని, గతంలో కూడా కడప, అన్నమయ్య జిల్లాల్లోని పేద ఈడిగ కులస్థులకు చేయూతను అందించుటకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని వైస్ చైర్మన్ పోలుదాసు రమణయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వీరబల్లె భువనేశ్వర్ గౌడ్, సర్వీస్ చైర్ పర్సన్ బండారు రెడ్డిశేఖర్ గౌడ్, అంతటి చైతన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్ పేయికి ఘన నివాళులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి 98వ జయంతి సందర్భంగా ఆదివారం బిజెపి కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ కాంస్య విగ్రహం వద్ద వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వాజ్ పేయి గౌరవం సమానత్వం న్యాయం సోదర భావం వంటి ఆదర్శాలకు జీవితాంతం కట్టుబడి కొనసాగారన్నారు. కవి రచయిత పాత్రికేయుడు రాజనీతిజ్ఞుడు స్వతంత్ర సమరయోధుడు దార్శనికుడుగా ప్రసిద్ధులయ్యారని కొనియాడారు. దేశానికి తమ అత్యుత్తమ సేవలను అందించారన్నారు. దేశం పట్ల భక్తినీ, సమాజం పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలన్నారు. రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు వాక్కర్ల సుబ్బా రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయప్రకాశ్ నారాయణ వర్మ, చలపతి, దశరథరామయ్య, వెంకటరెడ్డి, చంద్ర ఫ్యాన్సీ శీను, మల్లి కార్జున, శంకర్ రాజు, సురేష్ రాజు, బాబు ఆచారి, లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం, సరస్వతమ్మ, సుభద్రమ్మ పాల్గొని నివాళులు అర్పించారు.

కాంట్రాక్టు ఉద్యోగులపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నందు గత 20 సంవత్సరాలగా కాంట్రాక్టు విధా నంలో పనిచేస్తున్న పారామెడికల్ ఉద్యోగులైన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్), మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫీమెల్) ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్టు మరియు ఇతర కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయటానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఏపి ముఖ్యమంత్రి కార్యాల యపు ముఖ్యకార్యదర్శి కె.ధనుంజయ రెడ్డి ఐ.ఏ.యస్ గారు జేఏసీ ప్రతినిధులకు తెలిపారు. ఈనెల 23-12-2022 తేదీ శుక్రవారం రాత్రి 10-30 గంటలకు అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని చెన్నముక్కపల్లె వద్ద ఉన్న రోడ్లు మరియు భవనాలు అతిధి గృహం నందు ఏపి డియస్సి కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి , జిల్లా కన్వీనర్ షేక్ ఖాదర్ భాషా లు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి గారి కార్యాలయం ముఖ్య కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి ఐ.ఏ.యస్ గారు మాట్లాడుతూ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే ప్రక్రియను కూడా ప్రభుత్వం వేగవంతం చేస్తున్నట్లు వారికి ఆయన వివరించారు.